**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.07.2018.**

## కంప్యూటర్ మరియు ఎలక్రికల్ వస్తువులు దొంగతనం చేసిన కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు నెలలు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజితిసింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.102/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసులో నిందితులైన నేపాల్ దేశానికి చెందిన 1) మాదబ్ జోషి(20), 2) రోహిత్ రుక్యా(20)లకు ఈ రోజు అనగా ది.10.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ఆర్.ఆర్ పేటకు చెందిన బండ్ల గోపాల్ కృష్ణ(34) తను ఉంటున్న ఇంటి పైన రూములో కంప్యూటర్‌లు పెట్టుకుని పనిచేస్తుండగా ది.20.02.2018వ సాయంత్రం 7.30 గంటలకు ఫిర్యాది భార్య కంప్యూటర్ రూమ్‌కు తాళాం వేసి క్రిందికి దిగి మరుసటి రోజు అనగ ది.21.02.2018వ తేది ఉదయం 09.30 గంటలకు వెళ్ళి చూడగా కంప్యూటర్ రూమ్‌కు వేసిన తాళామును పై ఇద్దరు నిందితులు అర్థరాత్రి సమయంలో విరుగకొట్టి రూములోని కంప్యూటర్‌లు మరియు ఎలక్ట్రికల్ వస్తువు దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ డబ్ల్యూ.హెచ్.సి-606 గారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ ఎస్ఐ శ్రీ కె.శ్రీదర్ గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులు అయిన నేపాల్ దేశానికి చెందిన 1) మాదబ్ జోషి(20), 2) రోహిత్ రుక్యా(20)పై ఈ రోజు అనగా ది.10.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు మేజిస్ట్రేట్ గారు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---